జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 176 | శనివారం 22 నవంబర్– 2025 | పేజీలు : 4 | వెల 2 /-


Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.




## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

తిరుమల, (సందేశం టైమ్స్): ఈరోజు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం పద్మావతి అతిథి గృహం నుంచి బయలుదేరిన ఆమె, తిరుమల సంప్రదాయం ప్రకారం మొదట శ్రీ భూ వరాహస్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత మహాద్వారం వద్దకు వచ్చిన రాష్ట్రపతికి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌తో పాటు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్త పద్ధతిలో ఆతిథ్యం అందించారు. ధ్వజస్తంభానికి నమస్కారం చేసిన అనంతరం, రాష్ట్రపతి గర్భగుడిలోకి ప్రవేశించి శ్రీవారి మూలవిరాట స్వరూపాన్ని దర్శించుకున్నారు.

## యూనివర్సల్ హెల్త్ పాలసీ అప్పటి నుండే.. శుభవార్త చెప్పిన చంద్రబాబు!



(సందేశం టైమ్స్): ఏపీ సీఎం చంద్రబాబు యూనివర్సల్ హెల్త్ స్కీమ్ పైన ఏపీ ప్రజలకు శుభవార్త చెప్పారు. ఏప్రిల్ 1 2026 నుంచి ఆంధ్రప్రదేశ్లో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలులోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు కార్యాచరణ రూపొందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఏపీ సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖపై జరిగిన సమీక్షలో సీఎం చంద్రబాబు పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలను ఉచితంగా అందించడం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల గురించి మాట్లాడారు. వైద్యారోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు వైద్య కళాశాలలను ఏర్పాటు చేయడానికి అదే ప్రధాన కారణమని చెప్పారు. వైద్య కళాశాలల ఏర్పాటులో పిపిపి విధానాన్ని అనుసరించినప్పటికీ, పర్యవేక్షణ బాధ్యత మాత్రం పూర్తిగా ప్రభుత్వమే తీసుకుంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. సమీక్షలో వైద్య కళాశాలల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్ వంటి అంశాలపై అధికారులతో ఆయన చర్చించారు. సంజీవని ప్రాజెక్ట్ రాష్ట్రానికి గేమ్ చేంజర్ పిపిపి విధానంలో తొలి విడతలో భాగంగా నిర్మించనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల వైద్య కళాశాలల నిర్మాణ పురోగతిని సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. మిగతాది 2లో

## సోషల్ మీడియాలో రైతుల పోస్టులపై మంత్రి నారాయణ రియాక్షన్



అమరావతి, (సందేశం టైమ్స్): రాజధానిలోని వెంకటపాలెం, ఉద్దండరాయుని పాలెంలో మంత్రి నారాయణ ఈరోజు (శుక్రవారం) ఉదయం పర్యటించారు. 2 లో

## మత్స్యకారుల ఆర్థిక భృతి రూ.20వేలకు పెంపు



(సందేశం టైమ్స్): మత్స్యకారుల సంక్షోమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి, వారి ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం ఇస్తున్న చేయూతను ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. మత్స్యకారుల ఆర్థిక భృతి పెంపు వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం 20వేల రూపాయల భృతిని అందిస్తోందని గుర్తు చేసిన అచ్చెన్నాయుడు గత ప్రభుత్వం పదివేల రూపాయల భృతిని ఇస్తే, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం 20వేల రూపాయలను ఇస్తుందని, ఈ మొత్తం మత్స్యకారుల సేవలో పథకం ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దీని ద్వారా ఒక లక్ష 29వేల 178 మత్స్యకార కుటుంబాలకు 259 కోట్ల ఆర్థిక చేకూరినట్లు ఆయన తెలిపారు. వేట నిషేధ కాలంలో ఆర్థిక సాయం మాత్రమే కాకుండా వలస వెళ్లే మత్స్యకారులకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి కూడా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఆర్టీసీ ఉచిత బస్సులో ప్రయాణం..

ఆధార్ కార్డు చూపించి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేసిన నారా భువనేశ్వరి...కుప్పం పర్యటనలో ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన నారా భువనేశ్వరి ఆధార్ కార్డు చూపించి స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత టికెట్ పొందిన వైనం తుమ్మిసి చెరువు వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు కుప్పానికి కృష్ణా జలాలు తెచ్చిన ఘనత చంద్రబాబుదేనని వ్యాఖ్య రూ. 23 వేల కోట్లతో కుప్పంలో పరిశ్రమలు ఏర్పాటు చేశారని వెల్లడి



2 లో

## అలా చెప్పే దమ్ము, ధైర్యం లేదా?... జగన్‌పై మండిపడ్డ దేవినేని

అమరావతి, (సందేశం టైమ్స్): మాజీ సీఎం జగన్‌పై మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మరోసారి విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పేదవాడైనా, సంపన్నుడైనా అందరికీ ఒకటే న్యాయమని.. చట్టం ముందు అందరం సమానమే అని అన్నారు. వేల కోట్లు దోచేసి సాక్షి, భారతి సిమెంట్స్‌లో జగన్ రెడ్డి పెట్టుబడులు పెట్టారని ఆరోపించారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ భూములు దోచుకొని ఆర్థిక ఉగ్రవాదానికి జగన్ రెడ్డి పాల్పడ్డారంటూ మండిపడ్డారు.



2 లో

## ఏపీ మద్యం కుంభకోణం కేసు రిమాండ్ గడువు పొడిగింపు



పల్నాటి సాక్షి : ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన నిందితుల రిమాండ్ గడువు నేటితో ముగియనుండటంతో అధికారులు వారిని విజయవాడ కోర్టుకు హాజరు పరిచారు. మిగతాది 2లో

## చరమాంక దశకు జగన్ రాజకీయ జీవితం..

### అశోక్ బాబు సంచలన కామెంట్స్



అమరావతి, (సందేశం టైమ్స్): మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 11 సీబీఐ, 9 ఈడీ చార్జిషీట్లు ఉన్న జగన్.. కోర్టుకు హాజరైన తీరు 'చావుకి, పెళ్ళికి ఒకే భజంత్రి' అనే సామెతను గుర్తు చేసిందంటూ ఎద్దేవా చేశారు. గతంలో సీనియర్ నాయకులు లాలూ, పీవీ నరసింహారావు నిరాడంబరంగా కోర్టుకు హాజరయ్యారని గుర్తు చేశారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పంథా మార్చారన్నారు. మిగతాది 2లో

## రాష్ట్రపతికి వీడ్కోలు..



రేణిగుంట, (సందేశం టైమ్స్): జిల్లాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని శుక్రవారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం నుంచి తిరుగువయనమైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సాదర వీడ్కోలు లభించింది. 2 లో

## కూలిన భారత్ తేజస్ యుద్ధ విమానం



దుబాయ్, (సందేశం టైమ్స్): దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షో లో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రదర్శనలో పాల్గొంటున్న భారత వాయుసేనకు చెందిన తేజస్ యుద్ధవిమానం శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా కుప్పకూలింది. విమానం నేలకు పడిన వెంటనే భారీగా మంటలు చెలరేగి, అక్కడ ఉన్న వారిలో భయాందోళన నెలకొంది. మిగతాది 2లో

# యూనివర్సల్ హెల్త్ పాలసీ అప్పటి నుండే..

# శుభవార్త చెప్పిన చంద్రబాబు!

వైద్య కళాశాలలను వీలైనంత త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుప్పంలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న సంజీవిని ప్రాజెక్టు రాష్ట్రానికి ఒక గేమ్ చేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. యూనివర్సల్ హెల్త్ స్కీమ్ పై చంద్రబాబు శుభవార్త వైద్య ఆరోగ్య రంగంలో దేశం మొత్తానికి ఈ ప్రాజెక్టు ఒక దిక్సూచిగా నిలిచే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు కుప్పంలో ఈ ప్రాజెక్టు సక్సెస్ అయితే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది అన్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ విధానాన్ని 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తీసుకురావాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## సోషల్ మీడియాలో రైతుల పోస్టులపై మంత్రి నారాయణ రియాక్షన్

ఈ సందర్భంగా సిటీస్ (%జ×ు××ూ%)ప్రాజెక్ట్ ద్వారా చేపట్టిన అంగన్వాడీ, హెల్త్ సెంటర్లు, స్కూల్స్ భవనాలను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... అమరావతిలో సిటీస్ ప్రాజెక్ట్ ద్వారా 15 అంగన్వాడీ భవనాలు, 14 పీహెచ్‌సీ భవనాలు, 14 స్కూల్స్, ఒక మల్టీపర్పస్ శ్మశాన వాటిక నిర్మించామన్నారు. వీటి ద్వారా రాజధాని గ్రామాల్లో నాణ్యమైన విద్యా, వైద్య సదుపాయాలు అందుతాయని వెల్లడించారు.

రాజధాని రైతులకు ఇచ్చిన ప్లాట్లలో మౌళిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తవుతాయని ప్రకటించారు. రాజధానిలో మొత్తం 69,421 మంది రైతులకు 61,433 ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లు పూర్తి అయ్యాయన్నారు. ఇంకా కేవలం 2270 మంది రైతులకు 7988 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. ప్రతి రోజూ 30 నుంచి 40 రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయని అన్నారు. గత 21 రోజుల్లో 231 మందికి 443 ప్లాట్ల రిజిస్ట్రేషన్లను పూర్తి చేశామని మంత్రి తెలిపారు. మొత్తం 30,635 మంది రైతులలో 29,644 మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందన్నారు. ఇంకా 991 మంది రైతులకు మాత్రమే ప్లాట్ల కేటాయింపు చేయాల్సి ఉందని పేర్కొన్నారు.

కొందరు రైతులు తమకు కావలిసిన చోటే ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలని అడుగుతున్నారని.. ఒకరిద్దరు రైతులు అనవసరంగా సోషల్ మీడియాలో రకరకాల పోస్ట్‌లు పెట్టారని అన్నారు. రాజధాని రైతులకు ఎవరికీ అన్యాయం జరగదని.. రైతులకు ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని మంత్రి నారాయణ తేల్చిచెప్పారు.

# అలా చెప్పే దమ్ము, ధైర్యం లేదా?...

# జగన్‌పై మండిపడ్డ దేవినేని

గతంలో తండ్రి వైఎస్సార్ అధికారాన్ని అడ్డంపెట్టుకొని జగన్ రూ. 43 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు.జగన్ ఆర్థిక నేరాలపై 11 సీబీఐ, 9 ఈడీ ఛార్జిషీట్లు ఫైల్ అయ్యాయని అన్నారు. అక్రమాస్తుల కేసులో జగన్ రెడ్డి కోర్టుకు హాజరయ్యారని చెప్పే దమ్ము, ధైర్యం బ్లూ మీడియాకు లేదని మండిపడ్డారు. తనకు ఫోనే లేదని చెప్పిన జగన్ రెడ్డి యూరప్ పర్యటన సందర్భంగా న్యాయస్థానానికి ఇచ్చిన నెంబర్ ట్రాక్ కాలేదన్నారు. అక్రమాస్తుల కేసులో కోర్టుకు వస్తున్నావని అభిమానం ఉప్పొంగిందా అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల పక్షాన పోరాటాలు చేసినందుకు తనపై తండ్రి, కొడుకులు తొంభై కేసులు పెడితే 19 ఏళ్లుగా వాయిదాలకు తిరుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. పక్క రాష్ట్రాల్లో ఉండి ఏపీపై విషం చిమ్ముతున్న బ్లూ మీడియా ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. సిద్ధం సిద్ధం అంటే ప్రజలు 11 ఇచ్చారని.. ఇక రప్పా.. రప్పా అంటే ఒక్క సీటుకే పరిమితం చేస్తారంటూ మాజీ మంత్రి దేవినేని ఉమా వ్యాఖ్యలు చేశారు.

## ఏపీ మద్యం కుంభకోణం కేసు రిమాండ్ గడువు పొడిగింపు

విచారణ అనంతరం కోర్టు రిమాండ్‌ను డిసెంబర్ 5 వరకు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకుందనే నేపథ్యంలో అధికారులు మరిన్ని వివరాలు సేకరించడానికి అదనపు సమయం కోరినట్లు సమాచారం.

కోర్టులో హాజరైన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి %-% పార్లమెంట్ హాజరు కోసం పిటిషన్

ఈ కేసులో మరో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కూడా నేడు కోర్టుకు హాజరయ్యారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో హాజరయ్యే అవకాశం కల్పించాలని కోరుతూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను కోర్టు ఈ నెల 24కు వాయిదా వేసింది. మద్యం స్కామ్‌కు సంబంధించిన లావాదేవీలు, నిధుల ప్రవాహం, కీలక వ్యక్తుల పాత్రపై దర్యాప్తు సాగుతోంది. ఈ నేపథ్యంలో రిమాండ్ పొడిగింపు విచారణను మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# కూలిన భారత్ తేజస్ యుద్ధ విమానం

ఈ ప్రమాదంలో పైలట్ పరిస్థితి ఇంకా స్పష్టంగా తెలియలేదు. అయితే ప్రమాద తీవ్రతను పరిగణనలోకి తీసుకుంటే అతను ప్రాణాలతో బయటపడే అవకాశం చాలా తక్కువగా ఉన్నట్లు స్థానిక వర్గాలు భావిస్తున్నాయి. ఘటన జరిగిన క్షణాల దృశ్యాలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా వెలుగు చూడాల్సి ఉంది.

## చరమాంక దశకు జగన్ రాజకీయ జీవితం..

### అశోక్ బాబు సంచలన కామెంట్స్


గతంలో ఖర్చుల పేరు చెప్పి వాయిదాలు అడిగిన జగన్.. ఇప్పుడు చార్టెడ్ ఫ్లైట్‌లో వచ్చి వేల మందితో హడావుడి చేసి కోర్టుకు హాజరవడం విచిత్రమన్నారు. కోర్టు హాజరులో ఇంత బల ప్రదర్శన చూస్తే అసెంబ్లీకి వెళ్తున్నారా, కోర్టుకు వెళ్తున్నారా అనే సందేహం కలిగించిందని మాజీ ఎమ్మెల్సీ అన్నారు.అసెంబ్లీకి రాని వ్యక్తి కోర్టుకు వెళ్లేటప్పుడు ఇంత ఆర్భాటం అవసరమా అని సామాన్య ప్రజలు కూడా ప్రశ్నిస్తున్నారన్నారు. జగన్ ఒక రకమైన ఉన్మాదం, భయంతో ఉన్నారని.. అతని రాజకీయ జీవితం చరమాంక దశకు చేరుకుందంటూ వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి 11 సీట్లు ఇచ్చి జగన్ స్థాయి ఏంటో చెప్పేశారన్నారు. ఏ కేసులో శిక్ష పడినా రాజకీయ భవిష్యత్తు ఖతం అవుతుందని.. 2029లో కడపలో కూడా గెలవలేరని పేర్కొన్నారు. ల్యాండ్, శాండ్, వైన్ కుంభకోణాలలో లక్షల కోట్లు అవినీతి చేశారని... అన్ని వేళ్ళు తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయని అన్నారు.

# ఆర్టీసీ ఉచిత బస్సులో ప్రయాణం..

. ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కుప్పం పర్యటనలో సామాన్య మహిళగా మారి అందరినీ ఆశ్చర్యపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు తన పర్యటనలో భాగంగా శాంతిపురంలోని నివాసం నుంచి తుమ్మిసి గ్రామానికి వెళ్లేందుకు ఆమె ఆర్టీసీ బస్సులో ఎక్కారు. మిగతా మహిళల మాదిరిగానే తన ఆధార్ కార్డును కండక్టర్‌కు చూపించి ఉచిత టికెట్‌ను పొందారు. ఈ పథకం ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే.బస్సు ప్రయాణ సమయంలో భువనేశ్వరి తన పక్కన ఉన్న మహిళా ప్రయాణికులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ప్రభుత్వ పథకం ఎలా ఉందని, ఉచిత ప్రయాణం ద్వారా ఎంత లబ్ధి పొందుతున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు. మహిళలు ప్రభుత్వ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేయగా, వారి అభిప్రాయాలను ఆమె సావధానంగా విన్నారు. తన పర్యటనలో భాగంగా, నారా భువనేశ్వరి తుమ్మిసి పెద్ద చెరువు వద్ద ఏర్పాటు చేసిన 'జలహారతి' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కుప్పం ప్రాంత ప్రజల దశాబ్దాల కలను చంద్రబాబు నెరవేర్చారని అన్నారు. తాగు, సాగునీటి కష్టాలను తీర్చేందుకు ఎంతో శ్రమించి కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. కుప్పంలో నీటి కరవు అనే మాటే వినిపించకూడదన్నది ఆయన లక్ష్యమని, రాష్ట్రంలోని రైతులందరికీ సాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కేవలం నీటిపారుదలకే పరిమితం కాకుండా, కుప్పం పారిశ్రామిక ప్రగతికి కూడా చంద్రబాబు బాటలు వేశారని భువనేశ్వరి వివరించారు. ఈ ప్రాంతానికి సుమారు రూ. 23,000 కోట్ల పెట్టుబడులతో ఏడు పరిశ్రమలను తీసుకొచ్చారని, వీటిలో మూడు పరిశ్రమలు ప్రత్యేకంగా మహిళల అభివృద్ధి, ఉపాధి కోసమే కేటాయించారని పేర్కొన్నారు. పరిశ్రమలతో పాటు పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కుప్పం ప్రజల ఆశీస్సులు చంద్రబాబుకు ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

# మహిళలు పిల్లలు వికలాంగులు

# వృద్ధుల సంక్షేమం ముఖ్యం ఎమ్మెల్యే గళ్ళా మాధవి



(సందేశం టైమ్స్): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే & సి డబ్ల్యు డబ్ల్యు సి డి ఓ ఏ సభ్యురాలు గళ్ళా మాధవి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమ పథకాల పురోగతి, అమలు విధానం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు నిర్వహించిన కమిటీ సమావేశానికి హాజరయ్యారు

# ఆర్‌టీఐహెచ్ ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ

# జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్‌టీఆర్ జిల్లా, నవంబర్ 21(సందేశం టైమ్స్): రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) కు సంబంధించి ఎనికేపాడులోని స్పోక్ ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ ఉంటోందని.. హబ్ స్ఫూర్తికి అనుగుణంగా కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎన్.ఇలక్కియ ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్-స్పోక్ కార్యాలయాన్ని సందర్శించారు. ఫిఫ్త్ ఏఐ టెక్నాలజీస్ స్టార్టప్‌నకు సంబంధించిన కోవర్కింగ్ స్పేస్‌ను ప్రారంభించారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఆర్‌టీఐహెచ్.. ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాల మధ్య ఎంవోయూ కుదిరింది. అనంతరం ఆర్‌టీఐహెచ్ బృందం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా స్పోక్ ఇప్పటివరకు సాధించిన ప్రగతితో పాటు భవిష్యత్తు కార్యాచరణను వివరించారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే ఎనిమిది ప్రముఖ విద్యా సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా తొమ్మిది అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలతోనూ సమన్వయం చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు స్టార్టప్‌లు, ఆంత్రప్రెన్యూర్స్ నుంచి 264 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 100కు పైగా స్టార్టప్‌లను వివిధ కార్యక్రమాలతో అనుసంధానిం చామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఓ మంచి ఆలోచనను ఆచరణలో పెట్టి ఆ ఆలోచన పరిశ్రమ ఏర్పాటుకు దోహదపడేలా ఆర్‌టీఐహెచ్ చేయుపట్టి నడిపిస్తోందన్నారు. తొలిదశ పెట్టుబడులకు ఇబ్బందిలేకుండా వివిధ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. బ్యాంకులతోనూ అనుసంధాన




మవుతున్నట్లు తెలిపారు. యువతలో ప్రస్తుత మార్కెట్‌కు అనుగుణంగా ఆంత్రప్రెన్యూర్‌షిప్ దృక్పథాన్ని పెంపొం దించేందుకు కళాశాల విద్యార్థులకు ఇంట ర్న్‌షిప్ అవకాశాలు కల్పించడంపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. హ్యాకథాన్‌ల నిర్వహణకు కూడా స్పోక్ ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.సమావేశంలో సీఈవో జి.కృష్ణన్, ఇంక్యుబేషన్ హెడ్ డి.రవితేజ, ఫైనాన్స్ హెడ్ హిమబిందు, స్పోక్ సిబ్బందిపాల్గొన్నారు.

# పకడ్బందీగా కుష్టువ్యాధుల సర్వే

అమరావతి బ్యూరో :నవంబరు21(సందేశం టైమ్స్): రాష్ట్రంలో కుష్టువ్యాధుల గుర్తింపు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ప్రజారోగ్య డైరెక్టర్ కె పద్మావతి ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం గురువారం నాటికి 66,52,563 మందికి స్క్రీనింగ్ చేశామని ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో తదుపరి పరీక్షల కోసం 5085 మందిని మెడికల్ ఆఫీసర్లకు పంపామని పేర్కొన్నారు. ఈ నెల 30వ తేది వరకు జరిగే ఇంటింటి సర్వేలో ఆశావర్కర్లు, మేల్ వాలంటీర్ తప్పనిసరిగా ఉదయం 7 నుంచి 9గంటల వరకు పాల్గనాలని ఆదేశించారు. స్క్రీనింగ్‌కోసం ఇంటింటికీ వచ్చే ఆశా వర్కర్లు, ఎఎన్‌ఎంలకు ప్రజలు సహకరించాలని కోరారు. అనుమానిత కేసుల వివరాలను దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పిహెచ్‌సి) వైద్య అధికారులకు పంపుతారని వెల్లడించారు. లక్షణాలు బయటపడగానే ఆ వ్యక్తి చుట్టుపక్కల ఉన్న 300 ఇళ్లను మరలా ఫోకల్ లెప్రసీ సర్వే చేస్తారని పేర్కొన్నారు. అలాగే ఆ వ్యక్తి ఇంట్లో ఉన్న వారికి, చుట్టుపక్కల వారికి కనీసం 30 నుంచి 40 మందికి సింగిల్ డ్రగ్ రెజిమన్, పెప్ మందులు ఇస్తారని వివరించారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు మల్టీ డ్రగ్ ట్రీట్‌మెంట్‌ను ఉచితంగా ఇవ్వడం ద్వారా నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించేందుకు పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా 10వ తేదిన ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాల్లో లెప్రసీ కాలనీల్లో డిజెబిలిటి ప్రివెన్షన్ అండ్ మెడికల్ రిహాబిలిటేషన్ క్యాంప్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ క్యాంపుల ద్వారా అంగవైకల్యం ఉన్నవారికి ఫిజియోథెరపీ చేస్తారని పేర్కొన్నారు. నయం చేయడానికి వీలుపడని సమస్యను రికన్‌స్ట్రక్టివ్ సర్జరీ ద్వారా సరి చేస్తారని తెలిపారు. ఈ సర్జరీ చేసిన వారికి రూ.12వేల సహాయం ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు.

# కోసేద్దాం.. అమ్మేద్దాం..

(సందేశం టైమ్స్):: ఏపుగా పెరిగిన వరి కళ్లెదుట ఉండగా.. తుఫాన్ భయం అన్నదాతలను వెంటాడు తోంది. వాతావరణశాఖ హెచ్చరికలతో ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కోతలతో పాటు అమ్మకానికి సిద్ధమవుతున్నారు. ఏ మాత్రం ఆలస్యం చేసినా వర్షంతో మునిగిపోతామని.. హడావుడి పడుతున్నారు. ఆందోళన అవసరం లేదు.. ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్నా.. తుఫాన్ హెచ్చరికలతో రైతులు కోసేసి.. అమ్మేస్తున్నారు. కూలీలతో అయితే ఆలస్యం అవుతుందని యంత్రాలతో ధాన్యం కోసేస్తున్నారు. గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలోని రైతులు ఎగబడి మరీ ధాన్యం కోస్తుండటం.. ఇదే అదనుగా దళారులు, వ్యాపారులు కొనుగోళ్లకు ఎగబడుతున్నారు. అయితే రైతులకు మద్దతు ధర దక్కడంలేదు. అయినా రైతులు కోసేద్దాం.. అమ్మేద్దాం అన్నట్లుగా పరుగులు పెడుతున్నారు.(తెనాలి, బాపట్ల): ఒకవైపు తుఫాన్ హెచ్చరికలతో.. పొలాల్లో హార్వెస్టర్లు పరుగులు పెడుతున్నాయి. రాత్రి పగలు విరామం లేకుండా కోత కోసేస్తున్నాయి. కోసిన ధాన్యం కల్లాలపై ఆరబెట్టే పనికూడా లేకుండా అన్నదాతలు వ్యాపారులకు అమ్మేస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో రెండు, మూడు రోజుల నుంచి ఈ పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# వ్యర్థాల ద్వారా ఆదాయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలి:
## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని మున్సిపాలిటీలలో వ్యర్థాల నిర్వహణను మరింత మెరుగుపరచి, వాటి ద్వారా ఆదాయం పెంచేలా తక్షణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శుక్రవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (%×ణూజ%) లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ

మున్సిపాలిటీలలో సేకరించే ఘన వ్యర్థాలను తడి, పొడి, ప్లాస్టిక్ మరియు రీసైక్లింగ్‌కు అనువైన పదార్థాలుగా వేరు చేసి, జీవ వైద్య పదార్థాలతో ఎరువుల తయారీ చేపట్టి ఆదాయ వనరులను పెంచుకోవచ్చని తెలిపారు. డంపింగ్ యార్డులు మరియు వ్యర్థాలను వేరు చేసే సెంటర్లు సక్రమంగా పనిచేయాలని, ప్రతి మున్సిపాలిటీలో వ్యర్థాల వర్గీకరణ కేంద్రాలు పర్యవేక్షణలో ఉండాలని సూచించారు.

అలాగే పర్యావరణానికి హాని కలిగించే విషపదార్థాలు, పారిశ్రామిక వ్యర్థాలు, కాలుష్య నీరు చెరువులు, కాలువల్లో కలిసిపోకుండా మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమిషనర్లు హన్మంత రెడ్డి, రమాదేవి, శ్రీనివాస రెడ్డి, మున్వర్ అలీతో పాటు ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లాలో కొకో టోర్నమెంట్కు వచ్చిన వారికి అరటి పండ్లు పాలు పంపిణీ.

-ఆందోల్ అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు తాలూకా లక్ష్మణ్.



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 21నవంబర్ సంగారెడ్డి జిల్లా: చౌటకూర్ గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా బాలుర కొక్కో క్యాంపు పది రోజులపాటు జరుగుతుంది. ఈ క్యాంపుకు వచ్చిన బాలుర కు క్యాంపు ముగిసే వరకు ఆరేటి పండ్లు పంపిణీ, మరియు పాల పంపిణీ డొనేట్ చేస్తానని హామీ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తాలూకా లక్ష్మణ్ హామీ ఇచ్చారు. క్యాంపుకు వచ్చిన కోకో టీం చౌటాకూర్ లో తాలుకా లక్ష్మణ్ కి శాలువతో సన్మానించి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు క్యాంపుకు వచ్చిన బాలురు తెలియజేశారు. కార్యక్రమంలో పి ఈ టి లు తరుణ్ రాజ్, బిందు, కాశి తదితరులు పాల్గొన్నారు.



# హిజ్రాల ఆగడాలపై చెక్: అమీన్పూర్‌లో 60 మందికి పోలీసుల కౌన్సెలింగ్
## -జిల్లా ఎస్పి




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 21నవంబర్: సంగారెడ్డి, నవంబర్ 20: జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న హిజ్రాల అనుచిత ప్రవర్తన, బలవంతపు డబ్బు వసూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు అమీన్పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సుమారు 60 మంది హిజ్రాలకు ఎస్‌హెచ్‌ఓ నరేష్, ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ

ం

వివాహాలు, శుభకార్యాలయాలు, వ్యాపార సంస్థలు, ఇళ్లకు వెళ్లి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ బలవంతంగా డబ్బు వసూలు చేసే చర్యలను అసలు సహించబోమని, అలాంటి ప్రవర్తన కనిపిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాజంలో అందరిలా చట్టానికి లోబడి సాదారణ జీవన విధానాన్ని అనుసరించాలని హిజ్రాలకు సూచించారు.




జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ శుభకార్యాలయాలు, ప్రజా ప్రదేశాలు, వ్యాపార సంస్థలు, ఇళ్లలో ఇలాంటి ఇబ్బందులు కలిగించినట్లయితే సంబంధిత వారిపై కేసులు నమోదు చేయాలని ఇప్పటికే ఎస్‌హెచ్‌ఓలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.

# మాల మహానాడు సమావేశం



సందేశం టైమ్స్:సంగారెడ్డి టౌన్ ప్రతినిధి 21నవంబర్: సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ భవనంలో ఈరోజు (21-11-2025) మాల మహానాడు సమావేశం జరిగింది. నవంబర్ 23న హైదరాబాదులోని సరూర్నగర్ స్టేడియంలో నిర్వహించనున్న "మాలల రణభేరి" మహాసభను విజయవంతం చేయాలని ఈ సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు. మాల మహానాడు రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు రోస్టర్ పాయింట్ల కేటాయింపును పునఃసమీక్షించి, జీవో నెం. 99లో సవరణలు చేసి మాలలతో పాటు గ్రూప్%-%3లో ఉన్న మరో 23 కులాలకు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న 40 లక్షల మాలల హక్కుల కోసం గత 30 ఏళ్లుగా పోరాడుతున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య గారి నాయకత్వంలో నిర్వహిస్తున్న "మాలల రణభేరి" మహాసభలో పెద్దఎత్తున పాల్గొని సభను జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బి. జనార్ధన్ పిలుపునిచ్చారు. మాలల భావితరాల భవిష్యత్తుకు ఈ సభ అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు విజయరావ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బక్కన్న నాగయ్య, సీనియర్ నాయకులు, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బి. మల్లేశం, రిటైర్డ్ %ూణఖీ% ఎంప్లాయి నర్సింలు, ఫైర్ డిపార్ట్మెంట్ మురళి, మోహన్ రాజు, మాల మహానాడు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహణ




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 21నవంబర్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పరీక్ష ఈరోజు శాంతినగర్‌లోని సెయింట్ ఆంటోనీ హై స్కూల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెయింట్ ఆంటోని స్కూల్ డైరెక్టర్ విజయ గారు, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బాలయ్య, ప్రధాన కార్యదర్శి సాయి తేజ, కోశాధికారి ప్రశాంత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్, చెకుముకి కన్వీనర్ శశిధర్, సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ వరప్రసాద్ పాల్గొన్నారు. పరీక్ష ఫలితాల్లో శాంతినగర్ సెయింట్ ఆంటోనీ హై స్కూల్ విద్యార్థులు టౌన్ మండలంలో ఫస్ట్ స్థానాన్ని సాధించారు. సంగారెడ్డి అర్బన్ విభాగంలో విద్యానగర్ సెయింట్ ఆంటోనీ హై స్కూల్ విద్యార్థులు ఫస్ట్ ర్యాంక్ పొందారు. ప్రభుత్వ తెలుగు మీడియం వర్గంలో న్యూ గవర్నమెంట్ హై స్కూల్ (%జీదీూ%) ఫస్ట్ స్థానం పొందగా, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం తరపున గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు ఫస్ట్ ర్యాంక్ సాధించారు. మండల స్థాయిలో ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఈ నెల 28వ తేదీ శుక్రవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో నిర్వహించబడనుంది.

# పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలి :
## -అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 21నవంబర్ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా ఎంపీడీవోలు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. స్టేజ్%-%1, స్టేజ్%-%2 రిటర్నింగ్ అధికారుల నియామకం, శిక్షణ కార్యక్రమాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలు, ఎన్నికల అనంతరం సామాగ్రి స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరించి చర్యలు తీసుకోవాలని చంద్రశేఖర్ తెలిపారు. ఓటరు జాబితా సంబంధిత అభ్యంతరాలను స్వీకరించి, షెడ్యూల్ ప్రకారం తుది జాబితాను ప్రకటించాలని అన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగేందుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీపీవో సాయి బాబా, ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తవ్వకాల్లో దొరికిన బంగారం కోసం ఘర్షణ.. రంగంలోకి దిగిన పోలీసులు




ములుగు, నవంబరు21(సందేశం టైమ్స్): గుప్త నిధుల తవ్వకాల్లో భారీగా బంగారం లభించింది. దానిని పంచుకునే క్రమంలో వారి మధ్య విభేదాలు వచ్చాయి. దాంతో ఈ పంచాయితీ కాస్తా పోలీస్ స్టేషన్‌కు చేరింది. పోలీసులు రంగంలోకి దిగి.. ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ ఘటన ములుగు జిల్లాలో చోటు చేసుకుంది. ఆరు నెలల క్రితం కొందరు వ్యక్తులు బృందంగా ఏర్పడి.. మహారాష్ట్రలోని సిరిపంచ సమీపంలో ఒక ఇంట్లో గుప్త నిధల కోసం భారీ ఎత్తున తవ్వకాలు జరిపారు. ఈ సందర్భంగా రాగి బిందెను వారు వెలికి తీశారు. అందులో భారీ ఎత్తున బంగారం లభ్యమైంది. %దొరికిన ఆ బంగారాన్ని పంచుకునే క్రమంలో ఈ బృందంలోని సభ్యుల మధ్య విభేదాలు తలెత్తాయి. ఒకరికొకరు ఘర్షణకు దిగారు. ఈ పంచాయతీ పోలీసులకు చేరింది. వీరి నుంచి మొత్తం సమాచారాన్ని సేకరించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. గుప్త నిధుల తవ్వకాల్లో దొరికిన రాగి బిందెపై పోలీసులు ఆరా తీశారు. ఈ తవ్వకాల్లో దొరికిన బిందెలో మొత్తం 36 బంగారం బిళ్లలు ఉన్నాయని పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. ఒక్కో బిళ్ల 23 గ్రాముల బరువు ఉందని పోలీసులకు వారు వివరించినట్లు సమాచారం. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారు.

# చలి.. చంపేస్తోంది.. నగరంలో రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు




హైదరాబాద్:నవంబరు21(సందేశం టైమ్స్): ప్రస్తుత చలికాలంలో విపరీతమైన చలిగాలులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చలిబారినుంచి రక్షించుకునేందుకు ప్రజలు నూలు వస్త్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఉన్ని దుస్తుల అమ్మకాలు జోరందుకున్నాయి. ప్రతీ సంవత్సరం ఈ సీజనల్ నార్త్ ఇండియన్స్ వచ్చి నగర శివారులోని చందానగర్, శేరిలింగంపల్లి, మియాపూర్‌ప్రాంతాల్లో రోడ్లవెంబడి షాపులు ఏర్పాటు చేసుకుని అమ్మకాలు చేస్తున్నారు. %స్వెటర్లు, రకరకాల క్యాపులు, రగ్గులు అన్ని వయస్సుల వారికి లభ్యమయ్యే విధంగా వ్యాపారులు అందుబాటులో ఉంచారు. వీటిని కొనేందుకు నగర వాసులు ఆసక్తి చూపిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు వారికి కావాల్సిన స్వెటర్లు కొనుగోలు చేస్తుండటంతో ఈ షాపులు రద్దీగా మారాయి. రూ.200 నుంచి రూ.1200 వరకు విలువ చేసే వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. వారం రోజులుగా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఈ ఉన్ని వస్త్రాలు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాయి.

మూడు నెలలే మా వ్యాపారం


ప్రతీ సంవత్సరం నవంబరు, డిసెంబరు, జనవరి ఈ మూడు నెలలు మాత్రమే మా వ్యాపారం కొనసాగుతుంది. ఏడాది పొడవునా ఇంటి వద్దే ఉండి వ్యవసాయ పనులు చేసుకుంటాం. చలికాలంలో నూలు వస్త్రాలు అమ్మకాలు చేస్తాం. మాకు దగ్గర ఉన్న పరిశ్రమలో హోల్‌సేల్‌గా కొని ఇక్కడకు వచ్చి అమ్మకాలు చేస్తాం. ఈ విధంగా జీవనోపాధి సాగిస్తాం. ఢిల్లీ, హర్యానా, లుథియాన తదితర ప్రాంతాలకు చెందిన మా బంధువులు కూడా ఇదే వ్యాపారం చేస్తారు. గత ఏడాది కంటే ఈ ఏడాది అమ్మకాలు బాగానే ఉన్నాయి. – దీపక్, మధ్యప్రదేశ్

# ఐబొమ్మ అంతం కాలేదు!




నవంబరు21(సందేశం టైమ్స్): సినిమా పైరసీకి ఫుల్ స్టాప్ పెట్టేందుకు ఓ వైపు పోలీసులు శ్రమిస్తుంటే.. ఆన్‌లైన్‌లో పైరసీ భూతాలు పుట్టుకొస్తున్నాయి. ఇప్పటికే ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు విచారిస్తున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది.ఐబొమ్మ నిర్వాహకుడిని అరెస్టు చేసిన తర్వాత ఐబొమ్మ వన్, ఐబొమ్మ ప్లస్ అంటూ కొత్త పైరసీ వెబ్‌సైట్ల పుట్టుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే తాజాగా మరో పైరసీ వెబ్‌సైట్ పుట్టుకొచ్చింది. ఎస్‌బీఐ ఇనూరెన్స్ పోర్టల్‌లో పైరసీ సినిమాలు ప్రత్యక్షమవ్వడం కలకలం రేపుతోంది. పేరుతో ఓ కొత్త వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అనే పైరసీ సినిమాలు రీడైరెక్ట్ అవుతున్నాయి. ఆ సైట్‌లో ఓపెన్ చేస్తే ఈ పేజీ లో పైరస్ సినిమాలు ఓపెన్ అవుతున్నాయి. కాగా పైరసీ వెబ్ సైట్లన్నీ ఐబొమ్మ పేరును వాడుకుంటుండటం గమనార్హం. సైబర్ నేరగాళ్లు ఇప్పటికే ఉన్న వెబ్‌సైట్లకు ఐబొమ్మగా పేరు మార్చి.. వాటిపై క్లిక్ చేస్తే తమ పేజీకి రీడైరెక్ట్ అయ్యేలా చేస్తున్నారు.

# డెడికేటెడ్ కమిషన్ నివేదికకుఆమోదం




హైదరాబాద్, నవంబరు21(సందేశం టైమ్స్): గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లకు సంబంధించి డెడికేటెడ్ కమిషన్ అలా నివేదిక సమర్పించగానే.. ఇలా మంత్రులందరికీ పంపి ఆమోదం కోసం సంతకాలు కూడా తీసేసుకుంది. ఈ నెల 26న గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ జారీ చేయడంతోపాటు అవసరమైతే.. ఒక్కరోజు వ్యవధిలోనే నోటిఫికేషన్ కూడా ఇచ్చే ఆలోచన కూడా ప్రభుత్వం చేస్తోంది. డిసెంబర్ 15లోపు మొత్తం అన్ని దశల ఎన్నికలూ పూర్తి చేయాలనే ఆలోచనతో ఉంది. ఒకవేళ ప్రభుత్వం రెండు లేదా మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తే.. ఒక్కో దశ ఎన్నికకూ మధ్య కనీసం రెండు రోజులు సమయం ఉండేలా నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లను పాత పద్ధతి ప్రకారం (50 శాతానికి లోబడి ఉండేలా) ఖరారు చేసి ఇవ్వాలని ఇటీవలే జరిగిన మంత్రివర్గ సమావేశంలో కోరిన మేరకు.. బూసాని వెంకటేశ్వర్‌రావు నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. దీనికి మళ్లీ మంత్రివర్గ ఆమోదం అవసరం. అయితే మళ్లీ మంత్రివర్గ సమావేశం ఈ నెల 25న ఉంది. కానీ.. అప్పటిదాకా కూడా ఆగకుండా.. వెంటనే మంత్రులందరికీ ఆ నివేదికను పంపి సంతకాలు సేకరించి ఆమోదముద్ర తీసేసుకుంది. సాధ్యమైనంత త్వరగా గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలనే ఉద్దేశమే దీనికి కారణం. గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన రూ.3 వేల కోట్ల బకాయిలు త్వరగా వచ్చేలా చేసేందుకే ప్రభుత్వం ఇలా వేగంగా అడుగులు వేస్తోందని అంటున్నారు. ఆర్థిక సంఘం కాలపరిమితి మార్చి వరకూ ఉన్నా.. ఇప్పుడు ఎన్నికలు పూర్తయి, కొత్త పాలకవర్గాలు కొలువుదీరి, కేంద్రానికి పెండింగ్ నిధుల విడుదల కోసం లేఖలు రాసి, అవి వచ్చేసరికి సమయం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే వీలైనంత తొందరగా ఎన్నికలకు వెళ్లనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకోసం డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం శుక్ర, శనివారాల్లోనే రిజర్వేషన్ల విధివిధానాలపై మార్గదర్శకాలతో ఉత్తర్వులను జారీచేయనుంది. వాటి ఆధారంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ విభాగాలు జిల్లాల జనాభాకు, ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్లను ఖరారు చేయనున్నాయి.ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయిన వెంటనే ఈ ప్రక్రియను రెండురోజుల్లోనే పూర్తిచేసేందుకు సంబంధిత విభాగాలు సమాయత్తమవుతున్నాయి. సర్కారు వేగానికి దీటుగా.. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ మొదలు పెట్టింది.

# అక్టోబరులో పన్నుల రాబడి రూ.16,372 కోట్లు




హైదరాబాద్, నవంబరు21(సందేశం టైమ్స్): రాష్ట్ర ఖజానాకు అక్టోబరులో భారీగా పన్నుల ఆదాయం సమకూరింది. ఈ నెలలో అన్ని రకాల పన్నుల కింద రూ.16,372.44 కోట్ల రాబడి వచ్చింది. ప్రధానంగా ఎక్సైజ్ పన్నులే ఖజానాకు ఊతమిచ్చాయి. సాధారణంగా ప్రతి నెలా పన్నుల కింద రూ.13,000–14,000 కోట్ల రాబడి సమకూరుతుంది. అక్టోబరులో మాత్రం రూ.16వేల కోట్ల మార్కు దాటడం గమనార్హం. అక్టోబరులో ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ కింద వైన్ షాపులను కేటాయించడంతో భారీ మొత్తంలో రాబడి సమకూరింది. అక్టోబరులో ఎక్సైజ్ సుంకాల ద్వారానే రూ.3,675 కోట్లు వచ్చాయి. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గురువారం విడుదల చేసిన రాష్ట్ర ఆదాయ, వ్యయాల అక్టోబరు నివేదికలో ఈమేరకు వివరాలు వెల్లడయ్యాయి. రాష్ట్ర ఎక్సైజ్ సుంకాల కింద ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.27,623.36 కోట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేయగా.. ఇందులో అక్టోబరు నాటికి రూ.13,296.75 కోట్లు (48.14%) వచ్చాయి. ప్రతి నెలా దాదాపు రూ.2,000 కోట్ల పైచిలుకు ఎక్సైజ్ రాబడి సమకూరుతుంది. జీఎసటీ, స్టాంపులు–రిజిస్ట్రేషన్లు, అమ్మకం పన్ను, ఎక్సైజ్ సుంకాలు, ఇతర పన్నులు, సుంకాలు, కేంద్ర పన్నుల్లో వాటా వంటి అన్ని రకాల పన్ను రాబడి కింద అక్టోబరులో రూ.16,372.44 కోట్లు వచ్చాయి. ఈ పన్నుల కింద సెప్టెంబరు నాటికి రూ.71,836.66 కోట్లు రాగా అక్టోబరుకల్లా రూ.88,209.10 కోట్లకు పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం పన్నుల కింద మొత్తం రూ.1,75,319.35 కోట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేయగా.. అక్టోబరునాటికి (ఏడు నెలల్లో) రూ.88,209.10 కోట్లు (50.31%) వచ్చాయి. ఎక్సైజ్ రాబడి ఇందుకు ప్రధానంగా దోహదపడింది. మార్కెట్ నుంచి రూ.54,009.74 కోట్ల అప్పులు తీసుకోనున్నట్టు ప్రభుత్వం ప్రకటించగా... రూ.50,541.22 కోట్ల (93.58%) రుణాలను సేకరించింది.

# యూరియా బస్తాలో మట్టి పెల్లలు..



గణపురం, నవంబరు21(సందేశం టైమ్స్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నుం చి కొనుగోలు చేసిన యూరియా బస్తాలో సుద్దతో నిండిన మట్టి పెల్లలు బయటపడ్డాయి. దీంతో స్థానిక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. చెల్పూర్ గ్రామానికి చెందిన రైతు రాసమడుగు రాజు సొసైటీ నుంచి 15 బస్తాల యూరియా కొనుగోలు చేశారు.

%వాటిలో ఒక బస్తా తెరిచి పొలంలో చల్లేందుకు సిద్ధమవుతుండగా యూరియాకు బదులు సుద్ద, మట్టి ముద్దలు కనిపించాయి. వెంటనే సొసైటీ సీఈవోకు ఫోన్ చేసి విషయం చెప్పినా స్పందించలేదని, బస్తా మార్పిడి లేదా నష్ట పరిహారంపై ఎలాంటి హామీ ఇవ్వలేదని రాజు ఆవేదన చెందారు. ఈ కల్తీ సొసైటీ స్థాయిలో జరిగిందా? లేక కంపెనీ నుంచే నాసిరకం బస్తాలు వచ్చాయా? అనే అంశంపై చర్చ జరుగుతున్నది. అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# టెక్నాలజీతో పాటు పుస్తకాలు కూడా ముఖ్యమే : ఎమ్మెల్యే నాయిని



రాజేందర్‌రెడ్డి హనుమకొండ, నవంబరు21(సందేశం టైమ్స్): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ ఎంత ముఖ్యమో గ్రంథాలయాల్లోని పుస్తకాలు కూడా అంతే ముఖ్యమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని, ఆ లక్ష్యాన్ని సాధించి కన్న తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువు కల నెరవేర్చాలన్నారు.గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా చేసినప్పటి వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే వివరించారు. గ్రంథపాఠలకు ఉపయోగకరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తునందుకు చైర్మన్ అజిజ్‌ఖాన్ సేవలను కొనియాడారు. ఇకముందు కూడా గ్రంథాలయంలో నిరుద్యోగులకు, పాఠకులకు ఉపయోగకరమైన వనరులు సమకూర్చాలని నావంతు సహాయ సహకారాలు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఇంటర్నెట్ సెక్షన్ నిర్వాహకులు రాజేష్, పాల్గొన్నారు.

(Sandesham Times) TG TEL/25/A0348“Title: Sandesham Times“Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206“Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,“3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206“ Phone: 9052045435.“Printed at: Sunday Printing Press,“3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006